రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

# బీఆర్ఎస్‌పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం

-ప్రలోభాలు,కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మరు

-కొడంగల్‌లో బీఆర్ఎస్‌లోకి మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో చేరికలు



మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్,బీజేపీ కార్యకర్తలు

**కొడంగల్,అక్టోబర్ 30ప్రభాతవార్త**

ఈ సారి ఎని న్నికల్లో ఘన విజయంతో తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు.తెలంగాణా ప్రజలు ముఖ్యంగా కొడంగల్ ప్రజలు ప్రలోభాలు,కల్లబొల్లి మాటలను నమ్మే పరిస్దితిలో లేరని మంత్రి పేర్కొన్నారు.సోమవారం స్దానిక మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోనరి మద్దూర్,కొడంగల్ మండలాల్లోని చెన్నారెడ్డిపల్లి,నాగిరెడ్డిపల్లి,చిట్లపల్లి గ్రామాలకు చెందిన సుమారు 300 మంది కాంగ్రేస్,బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంత్రి మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గులాబి కండువాలను కప్పి వారికి మహేందర్‌రెడ్డి,నరేందర్‌రెడ్డిలు స్వాగతం పలికారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు తెలంగాణా ప్రజలు దేశంలోనే చైతన్యవంతులని చెప్పారు.గతంలో కొడంగల్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో తెలంగాణా ప్రజలు ఈ విషయం తేటతెల్లం చేసి రెండవసారి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని,అదే ఫలితాలు ప్రస్తుత ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. కాంగ్రేస్ పార్టీ కర్నాట తమ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయని గ్యారెంటీలను తెలంగాణాలో ప్రజలకు వివరిస్తు మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణా రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.ప్రస్తుత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో దేశంలోని ఉత్తమమైన మేనిఫెస్టోగా నిలుస్తుందని చెప్పారు. కాంగ్రేస్‌ను నమ్మితే ప్రజలు నట్టేట మునుగుతారని అన్నారు.గత 5 ఏళ్ళలో కొడంగల్‌లో వందల కోట్లతో అభివృద్ధి జరిగిందని,ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందని మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు.ఎన్ని ప్రలోభాలు పెట్టేందుకు ప్రయత్నించినా కాంగ్రేస్ పార్టీని ప్రజలు నమ్మరని మంత్రి తెలిపారు.అనంతరం నాగిరెడ్డిపల్లికి చెందిన పెద్ద బాలరాజు,వడ్డే గుండప్ప,మైనుద్దిన్,నర్స ప్పలతో పాటు చిట్లపల్లి చెన్నారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 300 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,దామోదర్‌రెడ్డిలతో పాటు ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు గోపాల్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**తలకొండపల్లి అక్టోబర్30,ప్రభాతవార్త :** చంద్రధన గ్రామంలో యువ నాయకుడు ఏన్నెడ్ల రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బిజెపి,బిఆర్ఎస్ 50 నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆహ్వానించారు.అదే విధంగా గటుఇప్పలపల్లి గ్రామానికి చెందిన పవన్ వాల్మీకి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి రాములు,శంకర్ రెడ్డి,సిమ్మారెడ్డి,శ్రీరామ్ కృష్ణయ్య, చిత్తరంజన్ దాస్,వార్డుమెంబర్ రవీందర్ రెడ్డి,దాసరి జంగయ్య,నాగుల శ్రీనివాసులు,గాజుల సత్తయ్య, ఇటమోను శీను,కరెంటు యాదయ్య,విష్ణువర్ధన్,కావలి రామకృష్ణ,బీమ్లా నాయక్,పాండు నాయక్, లక్ష్మణ్ నాయక్,కర్ణాకర్,కాంతిరెడ్డి,వేమారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఉద్యోగులకు, కార్మికులకు అండగా ఉంటాం .!

- టీజేఎస్ తాండూరు నియోజకవర్గ కన్వీనర్ సోమశేఖర్

**తాండూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త :**

ఆర్టీసి ఉద్యోగులకు, కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటామని టీజేఎస్ తాండూరు నియోజకవర్గ కన్వీనర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సాంబూరు సోమశేఖర్, సీపీఎం జిల్లా నాయకులు శ్రీనివాస్‌లు తెలిపారు. తాండూరు ఆర్టీసి డిపోలో ఆర్టీసి ఉద్యోగులకు, అధికారికి మధ్య సమన్వయ లోపం ఏర్పడటంతో విషయం తెలుసుకున్న సోమశేఖర్. శ్రీనివాస్‌లు సోమవారం ఆర్టీసి ఉన్నతాధికారులు ఆర్ఎం, డీఎంల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించారు. దీంతో ఆర్టీసి ఉద్యోగులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు సోమశేఖర్ మాట్లాడుతూ.. ఆర్టీసి ఉద్యోగులకు, కార్మికులకు ఎల్లవేళల అండగా ఉంటామని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేలా కృషి చేస్తానని హామిఇచ్చారు.

# తలకొండపల్లి-ఆమనగల్లు ఫోర్‌లైన్ రోడ్డులో అవినితీ

-రోడ్డు నిర్మాణంలో అవకతవకలు

-6 కి.మి పాతరోడ్డును కొత్త రోడ్డుగా చిత్రకరణ

-కాంట్రాక్టర్,అధికారుల బాగోతం





**తలకొండపల్లి అక్టోబర్30,ప్రభాతవార్త :**

రాష్ట్రం ప్రభుత్వం ఇటివల కేంద్ర నిధులతో ఆర్అండ్‌బి రోడ్ల నిర్మాణానికి మంజూరీ చేసుకొని నూతనంగా రోడ్డు నిర్మిస్తుంది.అందులో భాగంగానే కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి –ఆమనగల్లు వెళ్లే రోడ్డును నాలుగు లైన్ల నిర్మాణం కోసం భారీగా నిధులు మంజూరు చేసింది.ఆ పనులు త్వరగా పూర్తి చేసి ప్రయాణికల రాకపోకలకు సౌలభ్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో రోడ్డు మంజూరు చేశారు.మొత్తం 14 కి.మి రోడ్డు నిర్మాణానికి 37 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులలో పనులు వెంటనే పూర్తి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, అధికారులతో ఎస్టిమెంట్ పూర్తి చేయించి వెంటనే టెండర్లు పిలిపించాలని ఆదేశించారు.దాంతో టెండరు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టారు మొత్తం 14 కి.మి రోడ్డు దూరంలో అక్కడక్కడ పాతరోడ్డును అలాగే ఉంచి మధ్యలో కొత్త రోడ్డు వేశారు. తలకొండపల్లిలోని సిసి రోడ్డు నుండి దొంగ రోడ్డు మధ్యలో మొత్తం 2 కి.మి దూరం పాతరోడ్డు అలాగే ఉంచారు.పాతరోడ్డు ఎలాంటి నాణ్యత కోల్పోలేదని పాతరోడ్డును తీసివేయకుండా మధ్యలో 1 కి.మి దూరం కొత్త రోడ్డు నిర్మించారు.దొంగరోడ్డు నుంచి చుక్కాపూర్ గ్రామం వరకు గల రోడ్డు మధ్యలో పడమటి తండా సమీపం వరకు గల డౌన్ ప్లేస్‌లో రోడ్డు బాగుందని అక్కడ సుమారు 1కి.మి దూరం పాత రోడ్డు అలాగే ఉంచారు.చుక్కాపూర్ గ్రామం నుంచి వెళ్లే రోడ్డులో ఊరు చివరణ గల పాత సింగిల్ విండో కార్యాలయం నుంచి 1 కి.మి దూరం వరకు గల రైస్ మిల్లుకు వెళ్లే దారి వరకు గల ఉన్న పాతరోడ్డుకు అలాగే ఉంచారు.ఇదే రోడ్డులో వేణుగోపాల స్వామి దేవాలయం పొలం చివర నుంచి గల రోడ్డులో చింతలపల్లి గ్రామానికి చెందిన రైతు మామిడి తోట వరకు ఉన్న పాత రోడ్డు సుమారు 1 కి.మి దూరం అలాగే ఉంచారు.చింతలపల్లి నుంచి వెళ్లే రోడ్డులో ప్లాట్లు చేసిన రోడ్డు నుంచి ఆఫ్ కి.మి దూరం వరకు ఉన్న పాత రోడ్డును బాగుందని వదిలివేశారు.మంగళిపల్లి గేటు నుంచి వెళ్లే రోడ్డును సంకటోనిపల్లి గేటు మధ్యలో గల 1 కి.మి దూరం రోడ్డును వదిలి వేశ్లారు.మొత్తం గల 14 కి.మి దూరంలో గల తలకొండపల్లి-ఆమనగల్లు రోడ్డులో 6 పాత రోడ్డును మొత్తం 6.5 కి.మి దూరం వదలి వేశారు.మిగత రోడ్డును పాత రోడ్డును తీసివేసి కొత్త రోడ్డు నిర్మించారు.ఈ ఆరు స్థానాలలో పాత రోడ్డునే రికార్డులో నమోదు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.1 కి.మి దూరంకు గల రోడ్డు నిర్మాణానికి సుమారు 80లక్షల రూపాయల నుంచి 1 కోటి రూపాయలు ఖర్చు అవుతుంది.అంటే మొత్తం 6.5 కి.మి దూరం గల పాత రోడ్డుకు కొత్త రోడ్డు నిర్మించినట్లు అధికారులు-కాంట్రాక్టర్ కుమ్మక్కై కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.మొత్తం సుమారు 7 కోట్ల రూపాయల అవనీతి జరిగినట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.తలకొండపల్లి-ఆమనగల్లు మండల ప్రజలకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం ద్వారా ప్రయాణికులకు రాక-పోకలకు ఏలాంటి ఇబ్బంది ఉండకూడదని ,షాద్‌నగర్ నుంచి ఆమనగల్లుకు ప్రతి నిత్యం వందలాది ప్రైవేట్ మరియు ప్రభుత్వ వాహనాలు తిరుగుతుంటాయి.కావున ఈ రోడునడను నాణ్యతంగా నిర్మించవలసి ఉన్నందున కాంట్రాక్టర్,అధికారులు కుమ్మక్కుతో పాత రోడ్డు మళ్లీ వెంటనే నాణ్యత కోల్పివల్సి ఉంటుంది.కోట్ల రూపాయలు ఖర్చు చేసి కొత్త రోడ్డు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ చేసిన పనులలో మళ్లీ రోడ్డు డ్యామేజ్ అయ్యే పరిస్థితి నెలకొందని దాంతో ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు.ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి మిగిల్చిన 6 స్థానాల దగ్గర గల పాత రోడ్డును పూర్తిగా తీసివేసి మళ్లీ కొత్త రోడ్డు నిర్మించాలని పలవురు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేనిచో ఉన్నతాధికారులకు తెలిసే విధంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పలువురు మండల ప్రజలు తెలియజేస్తున్నారు.



# మేడ్చల్‌లో గెలిచేది బీఆర్ఎస్సే

-కాంగ్రెస్ మాటలు నమ్మే స్థితి లేదు -కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 30. ప్రభాతవార్త ః**

మేడ్చల్‌లో గెలిచేది, తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్సేనని, తామ గెలుస్తున్నామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్‌కు డిమాజిట్ కూడ రాదని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని కండ్లకోయలోని నిమ్మల గార్డెన్‌లో సోమవారం బీఆర్ఎస్ బూత్ కమిటీలతో సమావేశాన్ని నిర్వయించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ దేశంలోనె ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ అభివృద్ధి చేసి, వివిద సంక్షేమ పథకాలు అందించి ఇంటింటికి లబ్ది చేకూర్చిన సీఎం కేసీఆర్ వెంటే రాష్ట్ర ప్రజలు ఉన్నారని తెలిపారు. ఇంటింటికి తాగు నీరు, సాగు నీరు, కళ్యాణలక్ష్మీ, ఆసరా పింఛన్లు, రైతు బందు, దళితబందు, బీసీ బందు, ముస్లిం బందు, ఉచిత కరంట్ ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటున్నదని తెలిపారు. ఎనాడు కపడని ముఖాలు ఎన్నికల సమయంలో ఓటు వేయాలని అడిగితే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉండి, వారి కష్టాల్లో పాలు పంచుకుని, ఊరూరా అభివృద్ధి చేసిన తానను మేడ్చల్‌లో బారీ మెజార్టీతో గెలిపించుకుంటున్నారని, రాష్ట్రంలో అత్యదిక సీట్లు సాధించి బీఆర్ఎస్ మూడో సారి ప్రభుత్వం చేపట్టడం ఖాయమన్నారు. ఎంపీగా గెలిచి ఏనాడు రాని వ్యక్తి, నేడు సీఎం అవుతానని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు, రేవంత్‌రెడ్డి ఓ బ్లాక్‌మేయర్ అని అందుకు సాక్షం తానెనని, తన వద్దే డబ్బులు తీసుకున్నాడని, ఆయన బిడ్డ పెండ్లి నా డబ్బులతోనె చేశాడని ఆరోపించాడు. మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థిని ఎవరూ గుర్తు పట్టరని, అలాంటి వ్యక్తి నేడు గెలుస్తాడని కాంగ్రెస్ నాయకులు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు, సుధీర్‌రెడ్డి సీఎం కేసీఆర్ పుణ్యమాని ఎమ్మెల్యే అయ్యాడని, ఆయన కొడుకు కూడ జడ్పీ చైర్మన్ అయ్యాడని, బీఆర్ఎస్ పార్టీ సుధీర్‌రెడ్డికి సముచిత స్థానం కల్పిస్తే గత ఎన్నికల్లో తన వద్ద డబ్బులు తీసుకున్నాడని, ప్రస్తుతం ప్యాకేజీ తీసుకుని కాంగ్రెస్‌లో చేరాడని ఆరోపించాడు. పాసిపోయిని ఈ కాంగ్రెస్ ముఖాలను ప్రజలు ఎవ్వరూ నమ్మే స్థితిలో లేరని, వారికెవరూ ఓటు వేయరని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చెడగొట్టడానికి వస్తున్న వారికి ఓటు అడిగే హక్కే లేదని, గతంలో పదేండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమి లేదని పేర్కొన్నాడు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే వృదానేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్తకర్తలు కలిసికట్టుగా ఉండి సీఎం కేసీఆర్ అందించిన పథకాలను ఇంటింటికి తెలియజేసి కారు గుర్తుకు ఓటు వేసే విదంగా కృషి చేయాలని కోరారు. ప్రత్యేకమైనది మేడ్చల్ నియోజకవర్గం ఐదు మండలాలు, 61 గ్రామ పంచాయతీలు, మూడు మున్సిపల్ కార్పోరేషన్లు, ఏడు మున్సిపాలిటీలు ఉన్న మేడ్చల్ నియోజవర్గం దేశంలోనె ఓ ప్రత్యేకమైనదని మంత్రి అన్నారు. ఓ మినీ సామ్రాజ్యం లాంటి ఈ నియోజవర్గ ప్రజలకు అన్ని రకాల వనరులు ఉన్నాయని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి పదవులు చేపట్టిన నాకు ఎలాంటి లోటు లేదని భవిష్యత్‌లో ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంతో మరో మారు మీ ముందు వచ్చిన తనను ఈ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, జిల్లా రైతు సమన్యయ సమితి చైర్మన్ నందారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, వైస్ ఎంపీపీ వెంకటేష్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాద వ్, కార్యదర్శి సుదర్శన్, మేడ్చల్ ఇంచార్జ్ గోపా ల్‌రెడ్డి, నాయకులు రాజమల్లారెడ్డి, జగన్‌రెడ్డి, సత్యనారాయణ, భాగ్యరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సైబరాబాద్ సిపి

-పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి

-సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర



పోలీసులు, ప్రజలకు తగు సూచనలు, సలహాలు ఇస్తున్న సిపి స్టీఫెన్ రవీంద్ర

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త) :**

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర సోమవారం పర్యటించారు. సైబరాబాద్ పోలిస్ కమీషనర్ పరిదిలోని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అత్తాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నానక్‌రామ్ గూడ, ఖానామెట్, మాదాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ ప్రాంతాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలీసులు, ప్రజలకు తగు సూచనలు చేశారు. ముందుగా అత్తాపూర్‌లో సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర ఐపిఎస్, రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్‌రెడ్డి, ఎస్బి ఎడిసిపి రవికుమార్ తదితరులతో కలిసి సిక్ చావనీలో సిక్కు కమ్యూనిటితో సమావేశం నిర్వహించారు. అనంతరం సిపి స్టీఫెన్ రవీంద్ర మాట్లాడతూ... ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. సిపి వెంట మాదాపూర్ డిసిపి సందీఫ్, బాలానగర్ డిసిపి శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ప్రారంభానికి సిద్ధం

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

కాంగ్రెస్‌పార్టీ పటిష్టత కోసం నాయకులు సమిష్టిగా కృషి చేయాలని మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో సోమవారం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ఏర్పాటుకు ఆయన పనులను చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఈమేరకు కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మెనిఫెస్టో, కాంగ్రెస్ అభ్యర్థికి సంబంధించిన కరపత్రాలులను నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. మున్సిపల్ నాయకులు, వివిధ అనుబంధ కమిటీల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో పార్టీ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలుయాదవ్ తదితరులు

# షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

-షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

**కొత్తూర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**

కేసీఆర్ పాలన రజాకార్ల రాక్షసత్వాన్ని గుర్తు చేస్తుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు నిజాం నియంత పాలనలా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు.సోమవారం కొత్తూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రచారం మల్లాపూర్ తాండ, రెడ్డిపాలెం గూడూర్, మక్తగూడ గ్రామాల్లో వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... కాంగ్రెస్ హయంలోనే పేదలకు ఇండ్లు నీటి ప్రాజెక్టులు కట్టించారన్నారు. గ్రామంలో నిరుపేద, అరు ్హలకు ఒక్కరికైన దళితబంధు, బీసీ బంధు, గృహాలక్ష్మి వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటి పథకాలను అమలు చేసి ప్రజలకు అందిస్తామన్నారు. ప్రజల సొమ్మును దోచుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు మళ్లి ప్రజల దగ్గరకు వచ్చి ఓట్లు అడగడానికి అర్హత లేదన్నారు. కాంగ్రెస పార్టీ తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ఇచ్చిన 6గ్యారంటిలను అమలు చేసి పేద ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ కొత్తూర్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, మల్లాపూర్ సర్పంచ్ సాయిలు, దేవేందర్ ముదిరాజ్, శ్రీను, కృష్ణ, జంగం నరసింహ, ఎస్‌బిపల్లి సర్పంచ్ ప్రభాకర్, రాందాస్‌నాయక్, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆదరించి గెలిపించండి...అభివృద్ధి చేసి చూపిస్తా

-ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి అక్టోబర్30,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్,కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జ్ గోలి శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులు అత్యధి క మెజార్టీతో గెలవడం ఖాయమని కల్వకుర్తిలో ననునన ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని మరోకసారి కల్వకుర్తి పేద ప్రజలకు సేవ చేసే రుణం తీర్చే అవకాశం కల్పించాలని కార్యకర్తల కు,ఓటర్లకు పిలుపనిచ్చాడు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మిషన్ భగీర థ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్,కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం, ఆమనగల్ ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహెమాన్ ,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పద్మ నరసింహ,సర్పంచ్‌లు, సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయ క్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,సర్పంచ్ దాసరి కృష్ణమ్మ,సర్పంచ్‌లు అలివేల జీర్యా నాయక్,వివిధ గ్రామాల కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్లు,డిఆర్ఓ,పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 30, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ నామినేషన్లకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు సిద్దం చేయాలని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నామినేషన్లు స్వీకరించాలని ఆయన సంబంధిత ఎన్నికల అధికారులకు సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ హరిప్రియ, ఆర్ఓలు, ఈఆర్ఓలతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ కార్యాలయాల వద్ద నామినేషన్లకు సంబంధించి పూర్తి స్థాయిలో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, వంటి అంశాలు చాలా కీలకమైన ప్రక్రియలని వాటిపై క్షుణ్ణంగ పరిశీలించాలని అవగాహన పెంచుకోవాలని, అధికారులు,సిబ్బంది పనుల ఏర్పాట్లు రిటర్నింగ్ కార్యాలయాల వద్ద సిద్ధం చేసుకోవాలన్నారు. బారికేడింగ్ వ్యవస్థ పక్కాగ ఏర్పాట్లు చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు నుంచి చివరి రోజు నామినేషన్ల స్వీకరణవరకు దీనికి సంబంధించి 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ప్రతి రోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు దారిని మూసివేయాలని, వాహనాలను అనుమతించరాదని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నామినేషన్ వేసే వ్యక్తితో పాటు మరో నలుగురికి మొత్తంగ ఐదు మందికి మాత్రమే అనుమతి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయించాలని, ఎలాంటి పరిస్థితిలోనూ ఉదయం 11గంటలకు ముందుగ, మధ్యాహ్నం 3గంటల తరువాత నామినేషన్లు స్వీకరించరాదని అధికారులను కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. 3గంటలలోపు వచ్చిన వారికి ఆర్ఓ సంతకం చేసిన స్లిప్‌ను అందించాలన్నారు. నామినేషన్ స్వీకరణ తేదీ, సమయం తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఎస్‌సి,ఎస్టీల అభ్యర్థిలకు 5వేల రూపాయలు ఫీజు, మిగతా వారికి 10వేల రూపాయలు ధరావతు ఫీజు చెల్లించాలని ఆయన సూచించారు. జిల్లాలోని ఆర్ఓ కార్యాలయాల్లో వ్యయ పరిశీలన, సి-విజిల్, కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేయటంతో పాటు బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ సమావేశంలో వారితో పాటు ఆర్ఓలు, ఈఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం



నూతన కార్యాలయాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభిస్తున్న బండి రమేష్

హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ వద్ద ఎస్ఎంఆర్ వినయ్ క్యాపిటల్ బిల్డింగ్‌లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ సత్యం శ్రీరంగంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని అందరితో పంచుకొని కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ పైపైన రోడ్లు వేసి అభివృద్ధి చేశామని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డి సారధ్యంలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సమస్యను పరిష్కరించి, ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలు, మైనార్టీలు, ప్రతి ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి అందరం కలిసి కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. గతంలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తామని చెప్పి బంగారు తెలంగాణ అనేవి కేవలం కొన్ని కుటుంబాలకు మాత్రమే పరిమిత మయ్యే విధంగా చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ నియోజకవర్గంలో ప్రతి ఇంటితో అనుబంధం

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



స్థానికులకు పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న అభ్యర్థి పద్మారావు గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ రాసూరి సునిత

మెట్టుగూడ, అక్టోబర్ 30 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నియోజక వర్గంలో ప్రతి ఇంటితో తమకు అనుబంధం ఉంటుందని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెట్టుగూడ డివిజన్ పరిధిలోని వివిధ బస్తీల్లో అభ్యర్థి విస్తృతంగా పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ప్రచారాన్ని కొనసాగించారు. డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్ తో కలిసి దీటీలర్ గల్లీ, మైలార్ గడ్డ, ఎస్‌పీవీ గల్లీ, పాండవ బస్తీ, పార్క బస్తీ, దూద్ బావి, చింత బావి, చిలుకలగూడ తదితర ప్రాంతాల్లో ఆయన ప్రచారంలో పాల్గొని ఓటర్లను కలుస్తూ వారిని పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డి, యువనేతలు కిషోర్ గౌడ్, కిరణ్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, కంది నారాయణ, పెద్దన్న రాజేష్ గౌడ్, సునిల్ ముదిరాజ్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, వంజరి సతీష్, వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి,జింకల మల్లేష్, ఎర్ర శ్యామ్, నాగుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ భూమి పూజ



భూమి పూజ నిర్వహించిన శ్రవణ్ కుమార్

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్‌లో పురాతన కట్ట మైసమ్మ ఆలయం పునర్నిర్మానించేందుకు జరిపిన భూమి పూజలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ సోమవారం పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గొరిగే బీరప్ప, ఆలయ నిర్మాణ దాత సందెన బోయిన నారాయణ ముదిరాజ్, ఎఫ్‌సిఎస్ అధ్యక్షులు చిలుకూరు కృష్ణ, కార్యదర్శి మద్దూరు వీరేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిలుకూరు యాదగిరి, ఎఫ్‌సిఎస్ కార్యవర్గ సభ్యులు, అర్కల లక్ష్మణ్, శంకర్, గోరిగె ఆంజనేయులు, చిలుకూరు నరసింహ, జక్కుల నర్సింగ్‌రావు, కీచుగారి శంకర్, శ్యామ్‌రావు, డి.శివకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాపూనగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త: బాపూనగర్ అడ్వైజర్ శంకర్ ముదిరాజ్, సోమేష్ యాదవ్‌ల సూచనల మేరకు బాపూనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా ప్రెసిడెంట్ క్రిష్ణయాదవ్, జనరల్ సెక్రటరీ బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బెనర్జీ, కమిటీ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే వివేకానంద, గౌరీష్‌లను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, పోచయ్య, సత్య నారాయణరెడ్డి, మధు, సంతోష్, శ్రీనివాస్, సుబ్బయ్య, రాజారెడ్డి, రాజు, నరహరి, శివరామకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి హఠావో- కాంగ్రెస్ పార్టీకి బచావో

సైఫాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త: నాడు ఓటుకు నోటు-నేడు ఎమ్మెల్యే సీట్లకు కోట్లు, ఎమ్మెల్యే టిక్కెట్లు కోట్ల రూపాయలకు అమ్ముకుంటూ పార్టీని నాశనం చేస్తున్న టి-పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హఠావో-కాంగ్రెస్ పార్టీకి బచావో అనే నినాదంతో ఆనేక మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహిష్కృత టి-పిసిసి కార్యదర్శి డా.కురవ విజయ్‌కుమార్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి 65 అసెంబ్లీ నియోజవర్గాల సీట్లను 600 కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని, వందలాది ఎకరాల భూమిని రాయించుకున్నారని ఆరోపించారు. తక్షణమే ఆయన్ని పార్టీ నుంచి బహిష్కరించాలని పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరారు. కాంగ్రెస్ పార్ట సభ్యత్వం లేనివారికి, వ్యాపారస్తులకు, డబ్బులు ఉన్నవారికి రేవంత్‌రెడ్డి సీట్లు అమ్ముకున్నారని ఇందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆయన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## నేడు ఓయూ స్నాతకోత్సవ వేడుక

**హాజరుకానున్న రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరాజన్**

తార్నాక, అక్టోబర్ 30 ప్రభాతవార్త: ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీలో నేడు జరుగను న్న స్నాతకోత్సవ వేడుకలను ఓ.యూ అధికారులు అంతా సిద్దం చేశారు. పీహెచ్‌డీ డాక్టరేట్ డిగ్రీ పట్టాలు 979 మంది అభ్యర్థులకు అందుకోనున్నారు. అందులో 57 బంగారు పతకాలను అందజేయనున్నారు. మహిళలు 371,పురుషులు 608 మందికి డాక్టరేట్లు అందజేయనున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఏడాదిలోనే 1325 పీహెచ్‌డీ పూర్తి చేయగా అందులో 979 కాన్వకేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఐఏఎస్, ఐపీఎస్, అధ్యాపకులు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు ఆఫీసర్లతో పాటు ఎమ్మెల్యేలు సీతక్క, బాల్కసుమన్, జి.బాల్‌రాజుతో పాటు పలువురు డాక్టరేట్ పట్టాలను అందుకోనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఒయూ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి అమెరికాకు చెందిన అడోబీ కంపెనీ సీఈఓ పద్మశ్రీ శంతన్ నారాయణ్‌తో విధ్యార్థులకు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు.

## ఎన్‌ఆర్‌ఏఐ హైదరాబాద్ హెడ్‌గా సంపత్ తుమ్మల

హైదరాబాద్, అక్టోబరు 30,ప్రభాతవార్త: ఐదుల క్షలకు పైగా ఉన్నరెస్టారెంట్లు, క్యూఎస్‌ఆర్‌లు, బార్లు, క్లౌడ్‌కిచెన్‌లు, క్యాటరింగ్‌కు ప్రాతినిత్యం వహిస్తున్న ఇండియన్ రెస్టారెంట్ ఇండస్ట్రీ వాయిస్ అయిన "నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా "(ఎన్‌ఆర్‌ఏఐ) హైదరాబాద్ ఛాప్టర్ హెడ్‌గా సంపత్ తుమ్మల ఎన్నికయ్యారు. ఈసందర్భంగా జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పేరుప్రకటించారు. ఈసందర్భంగా సేజ్‌పార్మ్‌కేఫ్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనికి 120మంది సిబ్బంది రక్తదానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా అల్లరి నరేష్, అడివి శేషు, నందినీరెడ్డి, రవితేజ రావూరి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా సంపత్ తుమ్మల మాట్లాడుతూ భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిశ్రమకు ప్రాతినిథ్యం వహించడం ఆనందంగా ఉందన్నారు.

## గంజాయి ప్యాకెట్లు స్వాధీనం

ఉప్పల్, అక్టోబరు 30 ప్రభాతవార్త : ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ అశోక్‌నగర్‌లో అక్రమంగా తరలిస్తున్న 12 కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ అధికారి డి.అరుణ్‌కుమార్, ఈఎస్ బి.ముకుందరెడ్డి, ఉప్పల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.చంద్రశేఖర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ అశోక్‌నగర్‌ల. రైల్వే ట్రాక్ పక్కన అనుమానాస్పద వస్తువులు పడి ఉండగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

## అభివృద్ధిని కొనసాగిద్దాం

**ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్**

ధర్నాచౌక్, అక్టోబర్ 30, ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధిని కొనసాగిద్దామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం కవాడిగూడ డివిజన్‌లోని మల్లయ్య హోటల్ చౌరస్తాలో సాయి సమాధి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల నుండి ముషీరాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, ముషీరాబాద్‌ను అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని స్పష్టం చేశారు. నవంబర్ 30వ తేదీ ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు ఓటువేసి మరింత బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సామాజిక సేవల్లో ముందుకు రావడం అభినందనీయం : కొంతం దీపిక



లయన్స్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

కంటోన్మెంట్, అక్టోబర్ 30 ప్రభాతవార్త: రాజకీయ పార్టీలకు అతీతంగా లయన్స్‌క్లబ్‌లు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మోండా డివిజన్ కారో ్పరేటర్ కొంతం దీపిక తెలిపారు. లయన్స్‌క్లబ్ సికింద్రాబాద్ వెస్ట్ మారేడ్‌పల్లి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధి జానకి ఆధ్వర్యంలో 40 రోజుల పాటు ఫిజియోథెరపి ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

## స్ట్రోక్ లక్షణాలపై అవగాహన అవసరం

హైదరాబాద్, అక్టోబర్ 30,ప్రభాతవార్త: మానవ శరీరంలో బ్రెయిన్,హార్ట్ స్ట్రోక్ లక్షణాలపై అవగాహన ఉంటే ప్రాణాలు త్వరగా రక్షించుకోవచ్చునని పలువురు వైద్యులు తెలిపారు. స్ట్రోక్ పేషెంట్లను గోల్డెన్ అవర్‌లోగా హాస్పిటల్‌కు తీసుకెళ్లే అవసమైన చికిత్స అందించవచ్చునని పేర్కొన్నారు. వరల్డ్‌స్ట్రోక్‌డే సందర్భంగా సోమవారం బంజారాహిల్స్‌లోని విరించి అవరణలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా ప్రముఖ న్యూరాలజిస్ట్ అఖీకర్ రెహమాన్,సిఈఓ రవిశంకర్, వైస్ చైర్మన్ వేదుల సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రోక్ లక్షణాలపై కుటుంబసభ్యులందరితో పాటూ ప్రజలల్లో అవగాహన ఉన్నప్పుడే పేషెంట్లను వెంటనే గుర్తించవచ్చునన్నారు. ముఖ్యంగా తమ చుట్టూ ఉన్నవారిలో ఎవరికైనా ముఖం,చేయి,కాలులో తిమ్మిరెక్కడం, రెండుకాళ్ల లేదా ఒక కంటితో చూడటానికి ఇబ్బందులు,మాట్లాడటంతో ఇబ్బంది, శరీరం బాలెన్స్ కోల్పోవడం, కళ్లుతరగడం వంటి లక్షణాలు కనబడితే అవిస్ట్రోక్ లక్షణాలుగా గుర్తించాలన్నారు. ఇలాంటి లక్షణాలు తమచుట్టూ ఉన్నవారిలో కనబడితే వెంటనే హాస్పిటల్‌కు తరలించి వారి ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: మంత్రి తలసాని



ముస్లిం మైనార్టీలతో సమావేశమైన మంత్రి శ్రీనివాస్‌యాదవ్

కంటోన్మెంట్, అక్టోబర్ 30 ప్రభాతవార్త: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బిఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని సనత్ నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద నియోజకవర్గానికి సంబంధించిన ముస్లింలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తలసాని మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు తాము ఎసంపూర్ణ మద్ధతు తెలుపుతున్నామని ముక్త కంఠంతో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే నియోజకవర్గం పరిధి లోని పలు ప్రాంతాల్లో కనీ, వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధిలో సనత్ నగర్ అసెంబ్లీని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు. అదే విధంగా మసీదులు, ఖబ్రస్తాన్‌ల అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, ముస్లిం మైనార్టీ నేతలు ఖలీల్, నోమాన్, అఖీల్, ఫహీం, రజాక్, అబ్బాస్,అరీఫ్, ఖరీమ్, ఫాజిల్, అసిన్, జావిద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్‌కాలనీలో కార్పొరేటర్ ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త: శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరికెపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ సోమవారం పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్ళి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ ఫేస్1, సాయినగర్ ఈస్ట్, సాయినగర్ వెస్ట్, ఆదిత్య నగర్ కాలనీలో ఇంటింటికి వెళ్ళి కాలనీ వాసులను అప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలిచి బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, కాశినాథ్‌యాదవ్, రాజేష్ చంద్ర, గుడ్ల శ్రీనివాస్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, బి.వెంకటేష్‌గౌడ్, ప్రభాకర్, ప్రకాష్, గోపిచారి, శేఖర్, శ్రీధర్, సంతోష్ పాల్గొన్నారు.

## ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొచ్చే నాయకులను తిరస్కరించండి

**ఎమ్మెల్యే వివేకానంద**



పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్, అక్టోబర్ 30, ప్రభాతవార్త : ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొచ్చే నాయకులను తిరస్కరించాలని, అనునిత్యం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి చేసే నాయకుడుని గెలిపించాలని ఎమ్మెల్యే కెపి వివేకానంద అన్నారు. ఆదివారం రాత్రి నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి 22వ డివిజన్ ఎన్నారై కాలనీలోని సాయికుమార్ హబ్ అపార్ట్‌మెంట్‌లో ఎమ్మెల్యే వివేకానంద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయడం కోసమే కాకుండా తమ స్వార్ధ రాజకీయాల కోసం ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను తిరస్కరించి, ఆపదకాలంలో ప్రజలకు మేమున్నామంటూ అభయమిచ్చే నాయకులకు విజయాన్ని చేకూర్చాలన్నారు. ఈ సమావేశంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పోరేటర్లు మాధవి పైడి, రాఘవేంద్రరావు, విజయలక్ష్మి, సుబ్బారావు, సురేష్‌రెడ్డి, వెంకటేష్, గాజుల సుజాత, ఆగంరాజు ముదిరాజ్, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు జ్యోతి సతీష్, సయ్యద్ సలీం, తలారి వీరేష్, 22వ డివిజన్ అధ్యక్షులు శ్రీకర్‌గుప్త, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి, కొలన్ గోపాల్‌రెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

## బిజెపివి రాజకీయ ఎత్తుగడలు

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

ధర్నాచౌక్, అక్టోబర్ 30, ప్రభాతవార్త: బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామంటూ బీజేపీ ప్రకటించటం కేవలం రాజకీయ ఎత్తుగడ మాత్రమేనని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం కవాడిగూడలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీకి నిజంగా బీసీల మీద ప్రేమ ఉంటే ఇప్పటి వరకు ఓబీసీ మంత్రిత్వశాఖను ఎందుకు ఏర్పాటుచేయలేదని, జాతీయ ఓబీసీ కార్పోరేషన్ ను ఎందుకు నిర్లక్ష్యం చేశారని, ప్రత్యేక బడ్జెట్‌ను ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. తెలంగాణ అధ్యక్ష పదవి నుండి ఒక బీసీని తొలగించిన బీజేపీ పార్టీ ఇప్పుడు బీసీ ముఖ్యమంత్రి అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.

**కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తిదాడి అమానుషం:** ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయటం అమానుషమైన చర్య అని, దీనిని తెలంగాణ న్యాయవాదుల జేఏసీ నాయకులుగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎన్నో ఎన్నికలు జరిగాయి కానీ ఇటువంటి హింసాత్మక ఘటనలు ఎవరూ ప్రోత్సహించిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. శాంతియుతంగా భావస్వేచ్ఛతో ఎన్నికలలో పాల్గొనాలి కానీ, కత్తి పోట్లు, హింసాప్రవృత్తికి ప్రజాస్వామ్యంలో చోటు ఉండదని అన్నారు.

## రంగారెడ్డి నగర్ డివిజన్ నుండి బిజెపిలోకి చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 30, ప్రభాతవార్త : రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధిలోని గుబురుగుట్ట, సంజయ్‌గాంధీ నగర్‌ల నుండి సోమవారం సుమారు 100మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యువకులు గాజులరామారంలోని బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి శ్రీశైలంగౌడ్ కమలం కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌తోనే కుత్బుల్లాపూర్ అభివృద్ధి సాధ్యమని భావించి బిజెపిలో చేరుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో విసిగిపోయామని తెలిపారు. ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. రాజేష్, రాజు, బాలస్వామి, సుదర్శన్, దశరథ్, ఉమా, బేబిరాణి, దశరథ్‌సింగ్, అనసూయ, నర్సమ్మ, బాలమణి, ఉషా, సుఖేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బండారు నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్ ముదిరాజ్, నాయకులు సుదీర్‌కుమార్, క్రాంతి, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్**

ధర్నాచౌక్, అక్టోబర్ 30, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ముషీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ముషీరాబాద్ డివిజన్‌లోని శివాలయం నుండి కృష్ణాకాలనీ, పఠాన్‌బస్తీ, గంగపుత్ర సంఘం, మోహన్నగర్, కృష్ణా నగర్ ప్రాంతాలలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు వచ్చిందని, ఈసారి తెలంగాణ ప్రజలు తప్పకుండా కాంగ్రెస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ కల్పనాయాదవ్, నాయకులు పెండం శ్రీనివాస్‌యాదవ్, మేడి సురేష్, నాగభూషణంగౌడ్, జనిగ శ్రీనివాస్‌యాదవ్, కవిత, కృష్ణవేణి, లింగం గుప్తా, మురళీ మోహన్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ డివిజన్‌లో ఎమ్మెల్యే కాలేరు పాదయాత్ర



ఎమ్మెల్యే కాలేరుకు మంగళహారతి పడుతున్న మహిళ

హైదరాబాద్, అక్టోబరు 30 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం కాచిగూడ డివిజన్‌లోని భద్రుకా కాలేజీలైన్, రహ్మత్‌నగర్, ఎస్సీఎస్ హాస్పటల్ తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు ప్రచారంలో డివిజన్ అధ్యక్షుడు భీష్మదేవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళలు కాలేరుకు మంగళ హారతులు పట్టారు. అభివృద్ధి, సంక్షమానికి మారుపేరుగా సిఎం కెసిఆర్ పాలనలో తమ ప్రాంతాలలోని అన్ని సమస్యలను తీరుస్తున్న ఎమ్మెల్యే కాలేరుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ పాదయాత్రలో మహిళలు, యువకులు, వృద్దులు పాల్గొని తమ ఓటు కారుగుర్తుకేనని, మళ్ళి కాలేరే తమకు ఎమ్మెల్యేగా రావాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి



ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్

గచ్చిబౌలి, అక్టోబర్ 30 ప్రభాతవార్త: శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు సంపూర్ణమద్దతు పలుకుతూ వారిని గెలిపించాలని ఆయన సతిమణి హాఫీజ్‌పేట్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్ స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు.ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లకు కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను అందజేస్తూ అందరిలోనూ జోష్ నింపుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..నిస్వార్ధంగా ప్రజాసేవ చేస్తూ నిరంతరం జనంకోసం శ్రమించే జగదీశ్వర్‌గౌడ్‌కు శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని సబ్బండ వర్గాలు మద్దతు ప్రకటిస్తూ ముక్తకంఠంతో గెలిపిస్తామని ప్రతి ఒక్కరూ తెలియజేస్తుండటం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి వస్తే ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ ముదిరాజ్,రవికుమార్,రాజు ముదిరాజ్, యుగేందర్, అంజయ్య,రాధాకృష్ణగౌడ్,భిక్షపతి, దేవరాజ్,ప్రవీణ్ కుమార్, కందిచిన్న,అనిల్,సాయి,కిరన్,వంశీ,పాండురాజు,మహేశ్,నందు,మాణిక్‌రాజు,సత్యం,నితిన్ గౌడ్, గోపాల్, భాస్కర్, పకాశ్,నిరంజన్,బీమమ్మ,సుమలత,శిరిషా తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి అధికారం బీఆర్ఎస్‌దే: ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ



బీఆర్ఎస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ

శేరిలింగంపల్లి,అక్టోబర్ 30 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు పెరుగుతోంది. కాంగ్రెస్,బీజేపీ పార్టీలలోని అసంతృప్త నాయకులు, కార్యకర్తలు కారెక్కుతున్నారు.చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీనగర్‌కు చెందిన కాంగ్రెస్‌పార్టీ ,బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు బీఆర్ఎస్ పార్టీ నేత ఉరిటి వెంకట్రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన ముఖ్యనాయకులు వినయ్, మహేశ్,నవీన్,ప్రదీప్,మనోహర్,రాజు,సాయికుమార్;చందుగౌడ్, ప్రసాద్,ప్రశాంత్,నాగరాజు, కృష్ణ,మణికంఠ,మనోజ్‌లు గులాబీ కండువా కప్పుకున్నారు. అదే విధంగా శివాజీనగర్‌కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నేత యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో కూడా పలువరు బీఆర్ఎస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాధ్‌రెడ్డి, ప్రవీణ్,ప్రసాద్,రవీందర్‌రెడ్డి,నరేందర్ బల్లా,సందీప్‌రెడ్డి, యశ్వంత్,బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్_తలు,వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో 2లక్షల 32వేల స్వాధీనం

నేరెడ్‌మెట్ అక్టోబర్30 ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో సరైన పత్రాలు లేకుండా నగదును సరఫరా చేయకూడదని నేరెడ్‌మెట్ సీఐ శివకుమార్ పేర్కొన్నారు. నేరెడ్‌మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఆర్.కె పురం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సోమవారం వాహనాలు తనీఖీలు చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి వద్ద నుండి 2లక్షల 32వేల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆ నగదును ట్రెజరీ విభాగానికి తరలిస్తామని తెలిపారు.

## ప్రకాశ్‌గౌడ్‌తోనే రాజేంద్రనగర్ అభివృద్ధి చెందింది

**మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లోని 3,4.వార్డులో ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయాలని ప్రచారం చేస్తున్న మేయర్, డిప్యూటీ మేయర్

నార్సింగి, అక్టోబర్ 30 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గం హాట్రిక్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తోనే రాజధాని హైదరాబాద్ మహానగరానికి ధీటుగా అభివృద్ధి చెందిందని బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 3,4,16.వ,వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్‌కు ఓట్లు వేయాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తును చూపించి, వచ్చే ఎన్నికల్లో మరోమారు ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి ఫలాలే బిఆర్ఎస్‌కు విజయాన్ని అందిస్తాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్‌కిట్లు, ఇంటింటికి సురక్షితమైన మంచినీటి సరఫరా, కోటిన్నర ఎకరాలకు సాగునీరు, రైతు బంధు, రైతు భీమా, ధాన్యానికి గిట్టుబాటు ధర అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని పరుగులు పెట్టించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడితేనే మన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ రాందాస్, కార్పోరేటర్లు చంద్రశేఖర్, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, అస్లాం, సీనియర్ నేతలు గోపాల్, నాగరాజు, పాండు, ఖాజా, అంతారం నరేష్, రాజు, రాంప్రసాద్, రాము, మల్లేష్ యాదవ్, సుందర్‌గౌడ్, సంపత్, రాజు, నర్సింగ్‌రావు, సాధిక్, సదానంద్ గౌడ్, కుమార్ యాదవ్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎలా కొడితే దిమ్మ తిరగాలి

### -పట్టువీడని విక్రమార్కులు మామ అల్లుళ్లు



ఎన్నికల ప్రచారంలో మామ అల్లుళ్లు సిపిఆర్, ఎంఎస్సార్‌ల దృశ్యం

**నందిగామ అక్టోబర్30,ప్రభాతవార్త :**
ఎలా కొడితే దిమ్మతిరగాలి... అనే డైలాగును జరగబోయే ఎన్నికల్లో రుచి చూపించబోతున్నారనడానికి ఈ సన్నివేశం అచ్చుగుద్దినట్లు సరిపోయతుందేమో..రాబోయే ఎన్నికలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించే పనిలో పడానడరు.ఆ ఇరువురు కాంగ్రెస్ అగ్రశ్రేణి నేతలు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు ఎన్నికల ప్రచార పర్వంలో సిపిఆర్ ,ఎంఎస్సార్‌లు ఎన్నికల్లో గెలుపు వ్యూహ ప్రతి వ్యూహాలతో పాటు సామ వేద దండోపాయాలు,అస్త్ర,శస్త్రాలు వంటి పాశు పతాస్త్రాలను ప్రయోగించబోతున్నారు.సోమవారం జరిగి ఎన్నికల ప్రచారంలో మామ అల్లుళ్ల గెలుపు దీమాలో అడుగడుగున సమాలోచనలు జరపడం నియోజకవర్గం ప్రజల్లో చర్చనీయాంశమైంది.వీరికి తోడు కేశంపేట మండల జడ్పిటిసి తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి,ఫరుఖ్‌నగర్ జడ్పిటిసి వెంకట్ రాంరెడ్డిలు తోడు కావడం కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చినట్లయింది.

## తెలంగాణ అన్ని రంగాలలో నంబర్‌వన్

### -సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి



అంతిరెడ్డిగూడలో బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న నాయకుల దృశ్యం

**నందిగామ అక్టోబర్30,ప్రభాతవార్త :**
సిఎం కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమ రంగాలలో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిపారని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామంలో బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గెలుపు కోసం ఓటర్లను కలిసి వివరించారు.ప్రచార నేపథ్యంలో నందిగామ మాజీ సర్పంచ్ మరియు ఎంపిటిసి సభ్యురాలు నీలమ్మ,బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ ప్రచారంలో జడ్పివైస్ చైర్మన్ గణేష్,తుప్పుడు కిష్టయ్య, చించోటి కృష్ణ గౌడ్,మేక్కొండ కుమార్ గౌడ్,తుమ్మల జగన్ యాదవ్,పాల్మకుల పెంటయ్య గౌడ్,గడ్డల యాదగిరి కార్యకర్తలు ఉన్నారు.

### ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా బిఎస్ఆర్ ట్రస్ట్



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

**యాచారం అక్టోబర్30,ప్రభాతవార్త :**
నందివనపర్తి గ్రామానికి చెందిన సిద్ధేశ్వర పంతులు చిన్న కుమారుడు ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది.కావున బాధితుడు చికిత్స పొందుతున్న ఆసుపత్రికి బిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి బాధితుడి ఆరోగ్యం గురించి తెలుసుకొని త్వరగా కోలుకునే విధంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.అలాగే బాధితుడి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని ఇచ్చి ఏమి అధైర్యపడవద్దని తన వంతు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అలాగే ముందు తన సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలియజేశారు.

## కోదండరెడ్డిని కలిసిన మల్ రెడ్డి రంగారెడ్డి



కొదండరెడ్డిని సన్మానిస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి

**యాచారం అక్టోబర్30,ప్రభాతవార్త :**
కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొదండరెడ్డి నివాసంలో సోమవారం టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఆయనను కలిసిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి గల్ల మహిపాల్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు,బ్లాక్ ప్రెసిడెంట్,పాండురంగారెడ్డి,మున్సిపల్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### ఏయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రిరిపబ్లిక్ పరేడ్‌కు ఎంపిక




ఏయూ నుంచి ప్రిరిపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఎంపికైన వాలీంటర్లతో డీన్ విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త మల్లేశ

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన ముగ్గురు ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు ప్రిరిపబ్లిక్ పరేడ్ క్యాంపుకు ఎంపిక అయ్యారు. నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీలో జరిగే వెస్ట్‌జోన్ ఎన్ఎస్ఎస్ ప్రిరిపబ్లిక్ డే పరేడ్ క్యాంపు 2023 జరుగనుంది. ఏయూకు చెందిన ముగ్గురు వాలీంటర్లు కుసుం, అఖిల, మనీషాలు ప్రిరిపబ్లిక్ పరేడ్ క్యాంపుకు ఎంపిక అయ్యా రని ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ తెలిపారు. ఈసందర్భంగా సోమవారం ఏయూలో వాలీంటర్లను ఇంజనీరింగ్ డీన్ డాక్టర విజయ్ కుమార్, ఫార్మసీ డీన్ డాక్టర్ వసుధభక్షి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రో గ్రామ్ అధికారి డాక్టర్ పి.నవీన్, యూనిట్-4 ప్రోగ్రామ్ అధికారి జి.కిరణ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

# ఆదరించిన కార్యకర్తలు, నాయకులను జీవితాంతం మరవను

### - ఆత్మీయ సమ్మేళనంలో మేయర్ చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి



కందుకూరు మండలంలో జరిగిన కాంగ్రేస్ కార్యకర్తల సమ్మేళనంలో చిగురింత పాపిజాత

**కందుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
ప్రజలు కాంగ్రేస్ కార్యకర్తలు చూపిన ఆదరణ మరువలేనిదని చిగురింత ఎప్పటికి నీడనిచ్చే మహావృక్షంగా అండగా నిలుస్తుందని చెట్టురెమ్మలను నరికినంత మాత్రాన చెట్టు ఎండిపోదని మళ్లి చిగురిస్తుందని నన్ను ఆదరించిన వారిని మరువలేనని కంటికిరెప్పలా కాపాడుకుంటానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బడంగ్‌పేట మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కందుకూరు మండల పరిదిలోని బైరాగూడ సమీపంలోని అందుగుల సత్యనారాయణ పంక్షన్‌హల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రేస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పారిజాత నర్సింహ్మారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పటి వరకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా కార్యకర్తలు అభిమానులు గత రెండు నెలలుగా అదరించి అభిమానించారని ప్రజలలోకి వెళ్లి పార్టీకి మంచి ఉపునిచ్చారని ఉత్సాహన్ని తెచ్చారన్నారు, అయితే అనుకోని పరిస్థితులలో కాంగ్రేస్ అభ్యర్థిగా కొత్త అభ్యర్థి ప్రకటించడం కార్యకర్తలకు అభిమానులకు నిరాశను నింపిందన్నారు. నిరాశ పడవద్దని చివరిక్షనంవరకు పోరాడుదామని కాంగ్రేస్ కార్యకర్తల ఆలోచనలు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెలదామని ఏదిఏమైనా ఇందులో విపక్షాల కుట్ర దాగిఉన్నదన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తనకు కాంగ్రేస్ టికెట్ రాకుండా చేసినవారికి తన బలం బలగం విలువ తెలిసిందని పేర్కొన్నారు.తక్కువ సమయంలోనే ఉవ్వెత్తున తరలివచ్చిన కార్యకర్తల అభిమానుల అదరణను మరువలేనని మీ రుణం తీర్చుకుంటానని మీమద్యే ఉంటు మీకోసం కాంగ్రేస్ కార్యకర్తగా సేవచేస్తానని పేర్కొన్నారు. నిరుత్సాహం పడవద్దనికాలం ఎప్పటికి ఒకేలా ఉండదని కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపారు. గతకొంత కాలంగా ఆదరించిన ప్రజలకు రుణ పడిఉంటానని ప్రజల వెంటే ఉంటానని పారిజాత నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాండు రంగారెడ్డి, సరికోంద మల్లేష్, పాండు, అందుగుల సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, అప్జల్‌బేగ్, వెంకటేష్, దిద్దేశ్వర్‌గౌడ్, వెంకట్రాంరెడ్డి, రాణాప్రతాప్‌రెడ్డి, అయా గ్రామాల కార్యకర్తలు నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత పట్లోళ్ల భాస్కర్‌రెడ్డి

**అమీన్‌పూర్, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాట శ్రీనివాస్ గౌడ్‌కు సన్నిహితులు పట్లోళ్ల భాస్కర్‌రెడ్డి అనుచరులతో కలిసి ఆదివారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి నివాసంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉనికి కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తుందనిన్నారు. తెలంగాణ ప్రజలు విజ్ఞులని, కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టడం ఖాయ మన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ నుండి భారీ సంఖ్యలో చేరికలు ఉండబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, నాయకులు ఆదర్శ్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**టేక్మాల్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** టేక్మాల్, కోరంపల్లి గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను సోమవారం అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ప్రారంభించారు. అనంతరం టేక్మాల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను గూర్చి వివరిస్తూ ప్రభుత్వంలోకి వస్తే చేయబోయో హమిలను కూడా ఓటర్లకు వివరించారు. ఈయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లో నిర్వ హించిన సిఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్దశంకరంపేట మండలం నుంచి సోమవారం అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో వెళ్లారు. పెద్ద శంకరంపేట మండలం నుండి దాదాపు 100కు పైగా వాహనాల్లో ఆయా గ్రామాల నుండి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు నారాయణఖేడ్ సభకు తరలి వెళ్లారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులుతో పాటు మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

### నర్సాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం : వైస్ ఎంపిపి

**వెల్దుర్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** నర్సాపూర్ గడ్డపై వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం వెల్దుర్తిలోని ఓ ప్రైవేట్ పంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్య కర్తల సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని, సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలతో ప్రజలకు నమ్మకం కలిగిందన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్‌లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో వివిధ పార్టీల నుండి కొంతమంది కార్య కర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పోతారెడ్డి, యాదగిరి, రాములుతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేమంతా సిఎం కెసిఆర్ వెంటే...

**గజ్వేల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** మేమంతా ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు వెంటే ఉంటామని సోమవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన నరేష్ ఆధ్వర్యంలో 100 మంది యూత్ నాయకులు వివిధ పార్టీల నుండి బిఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, మరోసారి కెసిఆర్ ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయితే మరింత అభివృద్ధి అవుతుం దన్నారు.కార్యక్రమంలో పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ నంద్యా, ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ సర్పంచ్ మల్లేశం, మాజీ జెడ్‌పిటిసి రాములు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నవీన్, చింతకింది కనకయ్య, గ్రామ యువకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కొల్చారం, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించాలని మండల ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, డీపీఎం మోహన్, ఐకేపీ ఏపీఎం సుశీల్వ అన్నారు. సోమవారం వసురాం తండా, దేవుని వెంకటాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు వరి కొనుగోలు కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించి ధాన్యాన్ని తూకం వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, సీసీ వెంకటేశం, యాదగిరి, యశోద, తనుజా, వెంకటేశం, వెంకటాపూర్ సర్పంచి నెల్లి కిష్టయ్య, గ్రామ కార్యదర్శి సంతోషి, మహిళా సంఘం అధ్యక్షురాలు మౌనిక, స్వరూప, సీఈవో సుమలత, వ్యవసాయ అధికారులు, రైతులు, ఐకేపీ సిబ్బంది, కొనుగోలు కేంద్రం సిబ్బంది తదితరులు ఉన్నారు.

**అంసానిపల్లి, రాంపూర్‌లలో...**

**కొల్చారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రా లను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని అంసానిపల్లి పీఏసీ ఎస్ చైర్మన్ మన్నె రాములు, సీఈవో ఆంజనేయులు, ఉసికె శివకుమార్‌లు అన్నారు. సోమవారం కొల్చారం మండలంలోని అంసానిపల్లి, రాంపూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయా కేంద్రా ల్లో ధాన్యాన్ని తూకం వేశారు. ఈ సందర్భంగాఅంసానిపల్లి పీఏసీఎస్ చైర్మన్ మన్నె రాములు, సీఈవో ఆంజనేయులు, ఉసికె శివకుమార్‌లు మాట్లాడుతూ ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, బీ-గ్రేడ్ ధాన్యానికి రూ. 2,183 ప్రభుత్వం చెల్లిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, సీఈవో ఆంజనేయులు, ఉసికె శివకుమార్, మాజీ ఎంపీటీసీ నారాయణ, ఏఈవోలు ప్రతిభ, వినిత భవాని, రైతులు దిలీప్ తదితరులు ఉన్నారు.

**శేరిలా గ్రామంలో...**

**వెల్దుర్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరిలా గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో వెంకటలక్ష్మీ నర్సమ్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం శంకరయ్య పాల్గొన్నారు.

### ఆడపిల్లలను రక్షిద్దాం.. చదివిద్దాం

**పెద్దశంకరంపేట, అక్టోబర్ 30 ప్రభాతవార్త:** ఆడపిల్లలను రక్షిద్దాం.. చదివిద్దాం అని మెదక్ జిల్లా జెండర్ స్పెషలిస్ట్ కవిత అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని 9వ నెంబర్ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన అంగన్వాడీ ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మెదక్ మిషన్‌శక్తి మహిళా సాధికారత కేంద్రం నుండి మహిళాభివృద్ధి, శిశు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామని కవిత, నాగమణిలు వివరించారు. మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాల గురించి, హింసల గురించి, గృహహింస, వరకట్న వేధింపులు, అక్రమ రవాణా, బాలికలపై జరుగుతున్న అత్యాచా రాల గురించి అవగాహన కల్పించి వీటిని అరికట్టుటకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. బాటే బచావో.. బేటి పడావో ప్రోగ్రాంలో భాగంగా ఆడపిల్లలను చదివిద్దాం.. ఆడపిల్లలను రక్షిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ భాగ్యలక్ష్మీ, అంగన్వాడీ ఉపాధ్యాయులు సరళ, స్వరూపలతో పాటు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ సాధించాలి

**మర్కుక్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):** గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ లక్ష ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ సోమవారం మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో జగదేవ్‌పూర్ మండలంలోని తీగుల్ నర్సాపూర్ శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయంలో సిఎం కెసిఆర్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి ముడుపు కట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ళ పాలనలో కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఆయనను ముఖ్యమంత్రిని చేస్తాయని తెలిపారు. గజ్వేల్‌లో లక్షకు పైగా ఓట్ల మెజార్టీయే లక్ష్యంగా మావంతు కష్టపడి పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల సాయిబాబా, నేమూరి వెంకటేశం, గడ్డమీది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### సిఎం కెసిఆర్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**ములుగు, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి లావణ్య అంజన్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండమైలారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ కార్యక్రమాలతోనే మూడోసారి ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రైతుబంధు, బీమా, రుణమాఫీ, పెన్షన్ తదితర పథకాలతో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, నాయకులు అర్జున్‌గౌడ్, మైనార్టీ రాష్ట్ర యూత్ విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్‌గుప్త, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కుక్కల బాబ గౌడ్, మల్లేష్‌యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, రైతు సమితి మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, సర్పంచ్ కిట్టుగౌడ్, ఉపసర్పంచ్ శంకరప్ప, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

### మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**వర్గల్, అక్టోబర్ 30 (ప్రభాతవార్త):** గజ్వేల్‌లో బిఆర్ఎస్ జెండా మరోసారి ఎగరడం ఖాయమని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్, యాదవ సంఘాల నాయకులు సిఎం కెసిఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాణం చేసి తీర్మాణ పత్రాన్ని ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి, సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు అందరికి తెలుసన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, శేరిపల్లి గ్రామ సర్పంచ్ నారాయణ, వర్గల్ మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** మెదక్ ఎంపీ, దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిన పటాన్‌చెరు శాసనసభ్యులు కొత్త గూడెం మహిపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాజ కీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని, వ్యక్తులను నిర్మూలించేలా భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి పెను ముప్పన్నారు. హింస రాజకీయాలను ఖండించాలని కోరారు. భగవంతుని కృపతో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బిఆర్ఎస్ పార్టీ నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు.

### గెలిచేది బిఆర్ఎస్ పార్టే : మండల అధ్యక్షుడు రాజు

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు కోరారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠ వేసిన ఘనత సిఎం కేసీఆర్‌దే అన్నారు. దేశం తెలంగాణ వైపు చేసేలా తీర్చిదిద్దారని అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన మరోసారి రాష్ట్రంలో, మెదక్‌లో గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే అని కార్యక్రమంలో రైతుబంధు కన్వీనర్ లక్ష్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు యాదగిరి, కుమార్‌గౌడ్, రవిందర్, సత్యనారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

**నర్సాపూర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నిర్వహణ పకడ్బందిగా సజావుగా నిర్వహించాలని ఆర్డీఓ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన పిఓ మరియు ఏపిఓ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఓ, ఏపిఓలకు ఎన్నికల నిర్వహణను, నియమాలను ఇచ్చి పలు సలహాలను, సూచనలను ఈ శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏంఆర్ఓ కమలాద్రి,అధికారులు పాల్గొన్నారు.

### ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు

**పటాన్‌చెరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు అభ్యర్థి, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతుగా జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెం మధుసుధన్‌రెడ్డి, వెంకటేశంగౌడ్ యువనాయకులు గూడెం విక్రమ్‌రెడ్డి, వెంకటేశంగౌడ్, గూడెం విక్రమ్‌రెడ్డి, గూడెం సంతోష్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి జిన్నారం మండలం జంగంపేట, వావిలాల్ కాజీపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పటాన్‌చెరు ప్రగతిరథ సాధకుడు ఎమ్మెల్యేయ జీఎంఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించారు. వారితో పాటు సర్పంచులు, కర్తలు పాల్గొన్నారు.

**వినియోగదారులకు డిజిటల్ పరిష్కారాలను అందిస్తుంది**

శామిర్‌పేట అక్టోబర్30,ప్రభాతవార్త : తన ప్రీ ఓల్డ్ వాణిజ్య వాహనాల వినియోగదారులకు డిజిటలైజ్డ్ పరిష్కారాలను అందించేందుకు ఐక్విప్పోతో భాగస్వామ్యం కుదుర్చుకున్న భారత్‌బెంజ్ చైన్నై డైమ్లర్ ట్రక్ ఏజీ అనుబంధ సంస్థ డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ ప్రై.లి ఐక్విప్పోతో ఒక వ్యూహాత్మక భాగస్వామాన్ని ప్రకటించింది.ఇది ప్రీ ఓన్డ్ భారత్‌బెంజ్ వాణిజ్య వాహనాల వినియోగదారులకు డిజిటల్ పరిష్కారాలను అందిస్తుంది.మెరుగైన పున:విక్రయం విలువను పొందేందుకు అడ్డంకులు లేని ప్రక్రియలను ఆస్వాదించడానికిమద్దతును అందిస్తుంది.

## చింతపట్ల గ్రామంలో బీఆర్ఎస్ ధూంధాం



చింతపట్ల గ్రామంలో ధూందాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**యాచారం అక్టోబర్30,ప్రభాతవార్త :**
మరోమారు ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో బీఆర్ఎస్ ధూందాం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ అంటే క్రమశిక్షణ పద్ధతి నియమ నిబంధనలకు నిదర్శమని అన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి అధిక మెజార్టీ తీసుకురావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్,పాశ్చ భాషా,పార్టీకి నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 30,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు సోమవారం వీర్లపల్లి శంకర్ సమక్షంలో పార్టీ చేరారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వంపై విసుగు చెందిందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు పరచక ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గిరిధర్‌గోపాల్, శశిధర్, ఎల్లేశ్వర్, సత్యయ్య, బాలయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కడ్తాల్, అక్టోబరు 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన వద్దె సత్తయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, కడ్తాల్ జడ్పీటిసి కడ్తాల్ జర్పుల దశరథ్‌నాయక్ వెంటనే ఎక్వాయిపల్లి చేరుకుని సత్తయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ద్వారా 5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, ఎంపిటిసి లచ్చిరాం నాయక్, ఉపసర్పంచ్ ముత్యాలు, వార్డు సభ్యులు బిక్షపతి, జంగయ్య, నాయకులు శ్రీశైలం, వీరేష్, జాంగిర్ పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం



పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన జోగు వెంకటయ్య

**షాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**
రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడి అన్నారు. షాబాద్ మండలం తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ జోగు వెంకటయ్య, 50మంది కార్యకర్తలతో నగరంలోని రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా భీంభరత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం జోగు వెంకటయ్య మాట్లాడుతూ.... తాళ్లపల్లి గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా వివిధ హోదాల్లో ఉండి పేద ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి భీం భరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, నాయకులు పామెన నర్సింలు, రవీందర్‌నాయక్, కావలి శ్రీను, అనంత్‌రెడ్డి, బంటు కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కృషి

### -గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాట నరసింహ ముదిరాజ్



గడప గడపకు ప్రచారం కార్యక్రమంలో గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాట నరసింహ ముదిరాజ్

**కడ్తాల్,అక్టోబరు 30 ప్రభాతవార్త :**
ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధి ప్రకటించిన 6 గ్యారంటీ స్కీములను గడప గడపకు ప్రచార కార్యక్రమాన్ని కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకుల అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాట్లాడుతూ గ్యారంటీలలో భాగంగా పేదలకు పలు పథకాలను అందించడం జరుగుతందని వివరించారు.కల్వకుర్తి నియోజకవర్గంలో 2014 నుండి 2018 వరకు జరిగిన అభివృద్ధి తప్ప ఈ రోజు వరకు జరిగిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. తెలంగాణలో ఇక కెసిఆర్ ఈ ప్రభుత్వాన్ని ప్రనజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రకటించిన గ్యారంటీ స్కీములను వంద రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, సేవాదళ్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, సర్పంచ్ శంకర్, యాదయ్యగౌడ్, మల్లేష్, జాంగిర్ అలీ, సత్యం యాదవ్, భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్, వేణుపంతులు, యాదగిరిరెడ్డి, సత్యంయాదవ్, జంగయ్య, శ్రీను, క్యామ రాజేష్, భానుకిరణ్, షబ్బుద్దీన్, ఎర్రోళ్ల శ్రీకాంత్, బోసురవి, రాజేందర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, రమేష్ నాయక్, మహేష్, నరేష్, సేవ్యా, మల్లేష్, సత్యం, గణేష్, మణి, లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ



వాహనం తనిఖీ చేస్తున్న సిఐ రామకృష్ణ,ఎస్ఐ సంతోష్

**ధారూర్ అక్టోబర్30,ప్రభాతవార్త :**
ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు.ధారూర్ మండలంలోని ఎస్సీ సంధ్యాల కోటిరెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ సూచనలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర బృందం,పోలీసు సిబ్బందితో కలిసి సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. కార్లు, జీపులు,ఆటోలు,ట్రాక్టర్ లు,డిసిఎంలు,ట్రాలీ ఆటోలు తదితర ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేశారు.వాహనాలలో డబ్బులు, ఇతర వస్తువులపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని పూర్తి స్థాయిలో తనిఖీ చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.తనిఖీల్లో ఎస్సై సంతోష్ కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బిసిల మద్దతు మీకే .!

**- ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డితో ఆర్ కృష్ణయ్య**



ఆర్ కృష్ణయ్యను కలిసిన రోహిత్‌రెడ్డి

**తాండూరు, అక్టోబరు 30, ప్రభాతవార్త:**
తాండూరులో బీసీల మద్దతు మీకే ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను ఫైలట్ రోహిత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా బేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాండూరులో బీసీ సామాజిక వరానికి చేసిన సేవలను రోహిత్‌రెడ్డి వివరించారు. ప్రస్తుతం ఎన్నికల్లో బీసీల మద్దతు అందించాలని ఆర్.కృష్ణయ్యను కోరారు. సానుకూలంగా స్పందించిన బీసీ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తాండూరులో బీసీల మద్దతు మీకే ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మీరు తప్పకుండా మళ్లీ గెలుస్తారని ఆశీర్వదించారు. తాండూరులో బీసీల సభ ఏర్పాటు చేస్తే తప్పకుండా వచ్చి ప్రచారం చేస్తానని హామీ ఇచ్చారని రోహిత్‌రెడ్డి మీడియాకు తెలిపారు.

## ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు అందుకున్న మల్లారెడ్డి



అవార్డు గ్రహీత మల్లారెడ్డిని అభినందిస్తున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

**షాబాద్, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**
పీఆర్‌ఓ యాస మల్లారెడ్డిని మహాత్మాజ్యోతిరావుపూలే బహుజన ఉత్తమ సామాజిక సేవా జాతీయ అవార్డు వరించింది. విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా, తెలంగాణ ఉద్యమకారుడుగా, ఉపాధ్యాయుడుగా, అధ్యాపకుడుగా, పాత్రికేయ వృత్తితో గత మూడు దశాబ్దాలుగా విద్యా,క్రీడాకారులకు ప్రోత్సాహం, పర్యావరణ తదితర అంశాలలో ఎంతో సేవలందించి ప్రస్తుతం డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి వద్ద ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లారెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ సంస్థ అవార్డును ప్రధానం చేశారు. సోమవారం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈసందర్భంగా అవార్డు అందుకున్న మల్లారెడ్డి మాట్లాడుతూ.... తనకు అవార్డు మరింత బాధ్యతను పెంచిందన్నారు. మల్లారెడ్డి అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మంత్రి మహేందర్‌రెడ్డి, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలు అభినందించారు. అలాగే షాబాద్ మండల పరిధిలోని నరేడ్లగూడ గ్రామానికి చెందిన హైతాబాద్ జంగయ్య కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యాడు. జంగయ్య కూడా నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు తీసుకున్నాడు. ఈకార్యక్రమంలో బషీరాబాద్ ఎంపీపీ కరుణాఅజయ్‌ప్రసాద్, బండ్లగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్లు సాగర్‌గౌడ్, మంద రవీందర్‌రెడ్డి, షాబాద్ మండల పీఆర్టీయూ మండల అధ్యక్షులు సుదర్శన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌కు భారీషాక్ తగిలింది. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ నుండి సీనియర్ నాయకులు సోమవారం మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపాలిటీ నుండి బిఆర్‌ఎస్ నాయకులు కర్రె శశీధర్,కమల్‌నాథ్ రెడ్డిలతో పాటు పలవురు నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.మంచాల మండలం నుండి టిడిపి పార్టీకి చెందిన లింగంపల్లి సర్పంచ్ పెర్క వినోద మూర్తి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతో పాటు నవజ్యోతి యూత్ నుండి సుమారు వంద మందికి పైగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చెరారు.అదేవిదంగా యాచారం, అబ్దుల్లాపూర్మెట్ మండలాలకు సంబంధించి భారీగా ప్రజలు కాంగ్రెస్‌లో చేరారు.

**రాయపోల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..**
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మదుసూధన్ రెడ్డి హజరై పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బడుగూబలహీనులకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యాలంటీలను ప్రజలకు వివరించారు.అదేవిదంగా రాయపోల్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.త్వరలో అన్ని గ్రామల్లో పార్టీ కార్యాలయా లు ప్రారంభిస్తామన్నారు.కార్యక్రమంలో మాంఖాల దాసు ,పాశం అశోక్ గౌడ్,మంఖాల కరుణాకర్,పిట్టల శేఖర్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహిపాల్

**దౌల్తాబాద్,అక్టోబర్ 30 ప్రభాతవార్త :** దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన వల్గిరి మహిపాల్‌ను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు.పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతి రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని సోమవారంరోజు అందుకున్నారు. ఈ సంధర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసినందుకుగాను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను నియమించారని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడివెంకట్‌రెడ్డి,వీరన్న,రెడ్డి శ్రీనివాస్,రాజగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా రాచకొండమైలారం పిఎసిఎస్ సమావేశం

- రైతులు..సభ్యుల మధ్య వాగ్వాదం
- సొసైటీలో లక్షల రూపాయల అవినీతి జరిగిందని రైతుల ఆరోపణ
- విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని చైర్మన్ హామీ

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం మండల దండుమైలారం గ్రామంలోని రాచకొండమైలారం సొసైటీలో సర్వసభ్య సమావేశం రసభసగా జరిగింది. సొసైటీలో అవినీతి జరిగిందని రైతులు ప్రశ్నిస్తున్నారు. లేదు ఎలాంటి అవినీతి జరగలేదని బ్యాంకు అధికారులు, పలువురు సభ్యులు సమాదానం ఇచ్చారు. దీంతో రైతులు..నేతల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సమావేశం అర్థాంతరంగా నిలిచిపోయింది. పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు పట్టుబడ్డారు. అధికారులు రాసుకున్న లెక్కలను బయటికి తీసి సమావేశంలో చూపించారు.వివరాలు ఇలా ఉన్నయి.. .ఇబ్రహీంపట్నం మండల దండుమైలారం గ్రామంలోని రాచకొండమైలారం సొసైటీ సర్వసభ్య సమావేశం చైర్మెన్ బిట్ల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. సమావేశం ప్రారంభంలో అధికారులు ఎజెండాను చదువుతుండగా రైతులు అడ్డుకొని తప్పుడు లెక్కలు చూపుతున్నారని ప్రశ్నించారు.ఏడు పంటల్లో లక్షల రూపాయల అవినీతి జరిగిందని రైతులు ఆరోపించారు.దాన్యం సేకరణ ద్వార వచ్చిన అదనపు ఆదాయాన్ని ఎమి చేశారని ప్రశ్నించారు.సొసైటీలో ఈ సీజన్‌లో సుమారు 66వేల ధాన్యం బస్తాలను కొనుగోలు చేసారని.. అధికారులు, పలువురు సభ్యులు కుమ్మక్కై ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 41.6 కిలోలు ఉండాల్సిన ధాన్యం బస్తాను అధికంగా 42 నుండి 46కిలోలవరకు తరుగు పేరుతో తీసుకున్నారని ఆరోపించారు.అపై అధికంగా తీసుకున్న ధాన్యంపై వచ్చిన డబ్బులు సొసైటీలో జమ చేయకుండ ప్రైవేటు వ్యక్తుల పేర్లమీద జమ చేసి అ డబ్బునంత కాజేశారని ఆరోపించారు.దీంతో అధికంగా వచ్చిన ఆధాయాన్ని సిబ్బంది తమ వ్యక్తి గతంగ ఒక్కక్కరం రూ.2లక్షలు వాడుకున్నామని వాటిని తీరిగి చెల్లిస్తామని సమావేశంలో చెప్పారు.కాగా సొసైటి చైర్మెన్ బిట్ల వెంకట్‌రెడ్డి ఎలాంటి అవినీతి జరగలేదని వ్యక్తి గతంగా రాసుకున్న పేపర్లను సొసైటీలో అవినీతి జరిగిందని ఆరోపించడం సరికాదని సమాదానమిచ్చారు.సిబ్బందిపై అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ జరిపిస్తామని హామీనిచ్చారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

**లక్షల్లో అవినీతి...రైతుల ఆరోపణ**
ఇబ్రహీంపట్నం మండల దండుమైలారం గ్రామంలోని రాచకొండమైలారం సొసైటీలో లక్షల రూపాయల అవినీతి జరిగిందని రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆవరణలో రైతులు నిట్టు మల్లేష్, ఐలయ్య, సీతయ్య, గాలయ్య, పురుషోత్తం, దానయ్య తదితరులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొసైటీలో లక్షల రూపాయల అవినీతి జరిగిందని రైతులు ఆరోపించారు.విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారిని పదవుల నుండి తొలగించి అవినీతికి పాల్పడిన డబ్బును రికవరి చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల కొనుగోలు చేసిన వరి ధాన్యంలో సొసైటి అధికారులు, నేతలు కుమ్మక్కై ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరుగు పేరుతో ఒక్కో బస్తాకు అధికంగా 2 నుండి 5 కిలోల వరకు ధాన్యం కొనుగోలు చేసారని ఆరోపించారు.అపై అధికంగా తీసుకున్న ధాన్యంపై వచ్చిన డబ్బును పక్కదారి పట్టించారని అన్నారు.ఈ అవినీతిలో ప్రధానంగా అధికారుల పాత్ర ఉందని సొసైటిలో జరిగిన అవినీతిపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

**చైర్మెన్ బిట్ల వెంకట్‌రెడ్డి వివరణ..**
సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని కొంత మంది వ్యక్తులు కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విలేకరులతో తెలిపారు. వ్యక్తిగతంగా ఖర్చు చేసిన డబ్బుకు సంబంధించి ఒక పుస్తకంలో రాసుకుంటే వాటిని చూపించి అవినీతికి పాల్పడ్డారని అనడం సరైంది కాదని మండిపడ్డారు. రైతుల ఆరోపణపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి విచారణ జరిపి అదే నిజమైతే అవినీతికి పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని వివరించారు.

# టికెట్లు అమ్ముకున్న మంత్రి ..నీతులు మాట్లాడుతున్నాడు

**-తమిళనాడు దివంగత సిఎం జయలలిత డబ్బులు కాజేసి గొప్పోడయ్యాడు**
**-మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి**

**మేడ్చల్, అక్టోబర్ 30. ప్రభాతవార్త :**
స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు అమ్ముకున్న వ్యక్తి మంత్రి మల్లారెడ్డి అని, ఆయన ఇప్పుడు నీతి మాటలు మాట్లాడటం విడ్డూరంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆరోపించాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ఆదివారం రాత్రి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్, నాయదుకు నక్క ప్రబాకర్ గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేడ్చల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన మల్లారెడ్డి మంత్రి పదవి హోదాలో ఉండి స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు అమ్ముకున్నాడని, అలాంటి వ్యక్త నేడు ఏమి ఎరుగనట్లుగా, నీతులు మాట్లాడుతున్నాడని అన్నాడు. ప్రజల సేవ చేయడానికి ఆయన రాజకీయాల్లోకి రాలేదని, వ్యాపారం చేసుకోవడానికి వచ్చాడని ఆరోపించాడు. మైసమ్మగూడలో భూమిని కబ్జా చేసిన ఆయన తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఇతరులను నిందిస్తున్నాడని తెలిపాడు. పాలమ్ముకుని, పూలమ్ముకుని కష్టపడి పైకొచ్చానని చెప్పుకుంటున్న ఆయన తమిళనాడు దివంగత సీఎంజయలలిత డబ్బులు కాజేసి పైకొచ్చాడని ఆరోపించాడు. అతను ఎన్ని చెసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని మేడ్చల్‌లో కాంగ్రెస్ గెలుపు తధ్యమని జ్యోతిష్యం చెప్పాడు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడతూ మేడ్చల్‌కు ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి ఇక్కడి ప్రజలకు మల్లారెడ్డి ఎలాంటి పనులు చేయలేదని, కనీసం ప్రజల కష్టాలు, బాధలు వినే స్థితిలో లేకుండా ఆయన వద్దకు పోయిన వారితో ఫోటో దిగి పంపించే వాడని తెలిపాడు. నేడు ఓటమి భయంతోనె ఆయన దిగజారిపోయి మాట్లాడుతున్నాడని, వింత చేష్టలతో ప్రచారం చేస్తున్నాడని ఆరోపించాడు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తన ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ ఈశ్వర్, నాయకులు రమణారెడ్డి, మల్లేష్ గౌడ్, పోచయ్య, వర్ధారెడ్డి, నాగరాజు, రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ సుద్దపల్లి అధ్యక్షుడిగా శ్రీనుగౌడ్



నియామకపత్రం అందుకుంటున్న శ్రీనుగౌడ్

**మాడ్గుల,అక్టోబర్30,ప్రభాతవార్త:-**
మండలంలో సుద్దపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీనుగౌడ్‌ను నియమిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతి గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని యువజన,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని అన్నారు.బిఆర్‌ఎస్ పార్టీ నుండి ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన శ్రీనుగౌడ్ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పేద ప్రజలకు లబ్ధిచేకురుతుందని భావించి పార్టీలోకి రావడం స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కల్వకుర్తి అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డి గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గౌని సురేష్‌గౌడ్,మహేష్‌గౌడ్, వరుణ్‌గౌడ్, తరుణ్‌గౌడ్, చంటీగౌడ్, ప్రశాంత్‌గౌడ్,శేకర్‌గౌడ్,నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం : జంగారెడ్డి



ఎన్నికల ప్రచారంలో బాగంగా జైత్వారం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న నాయకులు

**కందుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**
ప్రజలకు చేసిన సేవలే బిఆర్‌ఎస్ విజయానికి సోపానాలని అభివృద్ధిని చూసి సబితమ్మకు ఓటు వేయాలని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి సూచించారు. ఎన్నికల ప్రచారంలోబాగంగా మండల పరిదిలోని జైత్వారం గ్రామంలో ఇంటింటికి వెల్లి బిఆర్‌ఎస్ పార్టీకి ఓటువేయాలని బిఆర్‌ఎస్ పార్టీ అద్వర్యంలో మంత్రిసబితారెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతానికి ఈ గ్రామానికి జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. సబితమ్మను గెలిపిస్తే కుటుంబానికి ఒక తల్లివలె ఈ ప్రాంతానికి సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్బంగా అయా పార్టీల వారిని బిఆర్‌ఎస్ పార్టీలో చేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సదాలక్ష్మి పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌పర్వతాలు, భైరు జైపాల్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి,మహేందర్, లచ్చానాయక్, చిర్రసాయిలు, గండునర్సింహ్మ, మేఘనాద్‌రెడ్డి, పిట్టి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను ఆగం పట్టించేందుకే ఆరు గ్యారంటీ పథకాలు : ఎమ్మెల్యే ఆనంద్

**మర్పల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునెందుకే ఆరుగ్యారంటీ పధకాలను పెట్టారని అవి అయ్యేది లేదు పోయేది లేదని ఎమ్మెలే డా మెతుకు ఆనంద్ అన్నారు. సోమవారం నాడు మర్పల్లి మండలంలోని సిరిపూర్ వీర్లపల్లి కోటమర్పల్లి గ్రామాల్లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు గ్రామాల్లో భారి ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ..బీఆర్‌ఎస్ పాలనలో ప్రస్తుతం పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతునే ఉన్నాయని అన్నారు.రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని ఎరాష్ట్రలో లేనివిదంగా సక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు అమలు చేస్తున్న ప్రతి పథకం ధళారి మనం లేకుండా ప్రజలకు నేరుగా అందుతున్నాయని అన్నారు భూమి ఉన్నా ప్రతి రైతుకు సంవత్సరానికి రెండు సార్లు ఎకరాకు 5000 పంట పెట్టుబడి డబ్బులు నేరుగా రైతు ఖాతాలో పడుతున్నది నిజం కాదా అన్నారు. మరిపోయి కాంగ్రేస్ పార్టీకి ఓటు వేసై ఉన్నపథకాలు ఉడుతయన్నారు కరోన కాలంలో పైతం ప్రజాసంక్షేమ పథకాలు ఆగకుండా అమలు చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అబీవృద్ది జరిగాయని భీఆర్‌ఎస్ ప్రభుత్వం రాగానే ఉన్నా సంక్షేమ పథకాలతో పాటు వాటిని పెంచుతూ ప్రజలు బాగుపడే విదంగా మరి కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు కాంగ్రేస్ మాటలకు మోసపోరాదని బీఆర్‌ఎస్‌కు ఓటువేసి తనను మరోసారి ఆశీర్వదించాలని అయన కోరారు ఈసమావేశంలో జడ్పిటీసీ మదుకర్ ఎంపీపీ లలిత రమేష్ ఉపాద్యక్షులు మొహన్‌రెడ్డి పార్టీ అద్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి సర్పంచ్‌మల్లయ్య కోటమర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచన్న నాయబ్‌గౌడ్ మదు శ్రీనివాస్ రాచన్న సోయల్ పలు గ్రామాల పర్పంచ్‌లు ఎంపిటీసీలు నాయకులు కార్యకర్థలు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్

## మేడికొండలో అర్చనారెడ్డి ఇంటింటి ప్రచారం



పూడూరు మండలం మేడికొండలో బొట్టుపెట్టి ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సోదరి అర్చనారెడ్డి,సర్పంచ్ అనంతరెడ్డి,తదితరులు

**పూడూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**
ప్రజాసేవకే అంకితమైన ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని అతని సోదరి అర్చనారెడ్డి విజ్ఞప్తిచేశారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని మేడికొండ గ్రామంలో మండల సర్పంచుల సఘం అద్యక్షుడు అనంతరెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,పార్టీ నాయకులతో కలిసి బొట్టుపెట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఎమ్మెల్యేగా పనిచేసిన తన సోదరుడి పనితీరు బాగుండడంవల్లనే మళ్లీ బిఆర్‌ఎస్‌పార్టీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారు చేసిందని వివరించారు.ఈ ప్రాంత అభివృద్ధికోసం అహర్నిషలు కృషిచేసిన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డికి ఓట్లువేసి గెలిపించుకొని మిగిలిఉన్న అభివృద్ధి పనులను కూడా పూర్తిచేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్దీన్.పార్టీ నాయకులు జగన్,సుజిత్‌రెడ్డి, నర్సింలు, సత్యయ్య,ఉప సర్పంచ్ నర్సింలు,అశోక్,రాంచెంద్రి ,రాములుగౌడ్, యాదయ్య, సత్తార్,పలువురు యువజన,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి చేరిన పీఏసీఎస్ అధక్షుడు కట్కం శివకుమార్

**-రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్**



పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ అధ్యక్షులు,సర్పంచ్‌లు తదితరులు

**కొడంగల్,అక్టోబర్ 30ప్రభాతవార్త**
కొడంగల్ పీఏసీఎస్ అధ్యక్షులు కట్కం శివకుమార్‌తో పాటు మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామ సర్పంచ్,బీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గోడల రాంరెడ్డి,మురారి వశిష్ట,చంద్రకల్ మాజీ సర్పంచ్ నరేందర్,అంగడిరైచూర్ గ్రామ వార్డు సభ్యులు వెంకట్‌రాములుగౌడ్,బుగ్గప్ప తదితరులు హస్తం పార్టీలో చేరారు. సోమవారం హైద్రాబాద్‌లోని బంజారాహిల్స్‌లోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ అద్వర్యంలో రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువాతో పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పవనాలు బలంగా వీస్తున్నాయని,ఈ సారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు 6 గ్యారెంటీలను పక్కాగా అమలు చేసి తీరుతుందన్నారు. కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ తదితరులున్నారు.కాగా బీఆర్‌ఎస్ పార్టీలో పీఏసీఎస్ అధ్యక్షులు కటకం శివకుమార్,బీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గోడల రాంరెడ్డి,చిట్లపల్లి గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి,మురారి వశిష్టలు కీలకంగా వ్యవహరించారు.ఇదిలావుండగా మద్దూర్ మండంలోని ఏకలవ్య సంఘం అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సమక్షంలో ఉఉమ్మడి మద్దూర్ మండలానికి చెందిన 200 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తా

**-ఆశీర్వదించి గెలిపించండి : కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, అక్టోబర్ 30(ప్రభాతవార్త) :**
నియోజకవర్గ ప్రజలకు నిస్వార్ధ సేవలందిస్తానని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తుక్కుగూడలోని కెఎల్‌ఆర్ నివాస సమూదాయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్‌పార్టీ నుండి గెలిచి అమ్ముడు పోయిన సబితమ్మకు, ఒక మంచి వ్యక్తికి జరుగుతున్న ఎన్నికలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు ఎవరికి ఓటు వేస్తారో తేల్చుకోవాలని,దొరల రాజ్యం గడీల రాజ్యం వద్దని తిరిగి కాంగ్రెస్ రాజ్యం రావాలన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు అండగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అదికారంలోకి రాబోతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో విజయభేరి మోగిస్తానని అయన ధీమా వ్యక్తం చేశారు.యువత, యువకులు ఎస్సి,ఎస్టి, బిసి, మైనార్టీలంతా బీఆర్‌ఎస్ పార్టీకి చురక పెట్టడానికి కదలి వస్తున్నారని, సేవకుడు కావాలా మోసపు నాయకురాలు కావాలో ప్రజలు నిర్ణహించారని అన్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఐదేళ్లు తుక్కుగూడ నివాసంలో ఉండి నియోజకవర్గం ప్రజలకు సేవచేస్తానని స్పష్టం చేశారు. మంగళవారం ఏకకాలంలో ఎనిమిది కార్యాలయాలను ప్రారంభించి ఎన్నికల సంగ్రమానికి సిద్దమవుతామని తెలిపారు.త్వరలో పది ఎకరాల స్థలంలో బారీ బహిరంగ సభను నిర్వహించి తనసత్తా చూపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా నర్సింహరెడ్డి, జంగారెడ్డి,దేవభాస్కర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణనాయక్, కాకి ఈశ్వర్, సయ్యద్ బామ్, జానకిరాం, సులేమాన్, దశరథ్,భూపాల్‌రెడ్డి,హరికిషన్‌గౌడ్, మధుసూదన్ తదితరులున్నారు.

## నిలకడలేని నీలమ్మ...మిమ్మల్ని నమ్మేదెలా?

**-మొన్న కాంగ్రెస్ గూటిలో...నేడు బీఆర్‌ఎస్ ప్రచారంలో**
**-పూటకో తీరుపై ప్రజల్లో అనుమానాలు రెకేత్తిస్తున్న వైనం**



మొన్న రేవంత్ రెడ్డికి పూలబోకే ఇస్తున్న నీలమ్మ (ఫైల్)

**నందిగామ అక్టోబర్30,ప్రభాతవార్త :** ఉమ్మడి నందిగామ మండలంలో టిడిపి పార్టీలో సర్పంచ్‌గా ఎంపిటిసి సభ్యురాలిగా ఓ వెలుగు వెలిగి ప్రజలకు సేవలందించిన నీలమ్మ వ్యవహార శైలిపై పలు అనుమానాలు రెకెత్తించడం చర్చనీయాంశమైంది.మొన్న ఈనెల 16వ తేదిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసి పూలబోకే ఇచ్చి కాంగ్రెస్ సంబరాల్లో పాల్గొన్నారు.పక్షం రోజుల్లోనే ప్లేటు ఫిరాయించి సోమవారం బీఆర్‌ఎస్ గులాబీ కండువా వేసుకొని అంతిరెడ్డిగూడలో ప్రచారం నిర్వహించడం. పలు అనుమానాలకు తావిస్తుంది.గౌరవ ప్రథమైన,మంచిపేరు ప్రఖ్యాతులున్న ఆమె నిర్ణయంపై మండలంలో సర్వత్రా చర్చనీయాంశమైంది.ఇదే కోవలో నందిగామ సింగిల్ విండో మాజీ చైర్మన్ రెగొండ రవిందర్ రెడ్డి సైతం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసిన సంబరాల్లో పాల్గొని నేడు బిఆర్‌ఎస్ ప్రచారంలో పాల్గొనడంపై పలువరు ముక్కన వేలేసుకున్నారు.



నేడు అంతిరెడ్డిగూడలో బీఆర్‌ఎస్ ప్రచారంలో నీలమ్మ

## బిఆర్‌ఎస్ సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 30, ప్రభాతవార్త:** బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కల్గుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 17వ వార్డులోని బాలాజీనగర్‌లో సోమవారం ఆమె స్థానిక కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మేడ్చల్ నుంచి తిరిగి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో విశేషమైన అభివృద్ధి జరిగిందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేయడంతో ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌లో మంత్రి మల్లారెడ్డి సహకారంతో సిసి, బీటీ రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి మల్లారెడ్డిని తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్, ఉపాధ్యక్షులు బబ్బూరి శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ నర్సింగ్‌రావు